# పత్రికా ప్రకటన

తేది.30-06-2020.

| | | |
|---|---|---|
| 1) పోలీస్‌స్టేషన్ | : | వన్‌టౌన్ |
| 2) క్రైమ్ నెంబర్, సెక్షన్ ఆఫ్ లా | : | 582/2020, సెక్షన్ 381, 408, 420 ఐపిసి |
| 3) నేరస్థలం | : | వన్‌టౌన్ పోలీస్ పరిధిలో |
| 4) విచారణ అధికారులు మరియు సిబ్బంది | : | వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు<br>ఎస్.ఐ శ్రీ బి.శంకరరావు మరియు సిబ్బంది |
| 5) నేర పరిశోధన | : | వన్‌టౌన్, శివాలయం వీధిలోని నేరస్థలంలో దొరికిన ఆధారాలు. |
| 6) అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు | : | 1) అమోల్ వసంత్ పటోల్(32), సిద్దార్థ కాలనీ, అరవాడే గ్రామము, తస్గావ్ తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర<br>2) శైలేష్ పాటిల్(28), వైపాలే గ్రామం, తస్గావ్ తాలూకా ,సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర. |
| 7) స్వాధీనం చేసుకున్న సొత్తు | : | రూ.56,65,625/- విలువగల 1225 గ్రాముల బంగారం. |
| 8) నేరం చేసే విధానం | : | బంగారపు కొట్టు యజమాని వద్ద పని చేస్తూ యజమాని ఇంటిలో లేని సమయంలో ఇంటిలోని బంగారం వ్యాపారానికి సంబంధించిన బంగారపు కడ్డీలు, బంగారపు బిస్కట్‌లను దొంగతనానికి పాల్పడటం జరిగింది. |

## బంగారపు షాపు యజమాని ఇంటిలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్

***వారి వద్ద నుండి సుమారు రూ. 56,65,625/- విలువ చేసే 1225 గ్రాముల బంగారం స్వాధీనం***

విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాలయం వీధిలో నివాసం వుండే ఆనంద్ జగన్నాధ్ సోలంకి అను వ్యక్తి 2020వ సం॥ ఫిబ్రవరి నెలలో తన స్వగ్రామం అయిన మహారాష్ట్రకు తన కుమార్తె వివాహ పనుల నిమిత్తం తన షాపులో పని చేసే సందీప్ మరియు అమూల్‌లకు తన ఇంటి మరియు బంగారపు షాపు తాళాలను అప్పగించి ఇంటిలో బంగారం మరియు వెండి వున్నదని జాగ్రత్తగా చూసుకోమని చెప్పి వెళ్లగా, ది.01.06.2020వ తేదీన ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో సందీప్ ఫోన్ చేసి అమూల్ మెడికల్ షాపుకు అని చెప్పి వెళ్ళి నాదు ఎంత సేవటకీ రాక పోవడంతో అనుమానం వచ్చి మీకు ఫోన్ చేస్తున్నాను అని చెప్పడంతో వెంటనే యజమాని మహారాష్ట్ర నుండి బయలుదేరి వచ్చి చూడగా తన ఇంటిలో ఉండవలసిన 122 గ్రాముల బంగారం కనిపించక పోవడంతో మరియు అమూల్ గురించి విచారించగా ఎటువంటి సమాచారం లేక పోవడంతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ది.21.06.2020వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగింది. జరిగిన నేరంపై లా అండ్ ఆర్డర్ డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు వెస్ట్‌జోన్ ఏసిపి శ్రీ కె.సుధాకర్ గారి స్వీయ పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు, ఎస్.ఐ శ్రీ శంకరరావు మరియు సిబ్బందితో దర్యాప్తును చేపట్టినారు.

నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు, దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ మధ్య కాలంలో వినూత్నంగా ప్రవేశపెట్టిన చేరువ వాహనాల ద్వారా ప్రజలకు వివిధ నేరాల గురించి అవగాహన కలిగించి వారిని అప్రమత్తం చేయడం ద్వారా నేరాల నియంత్రణకు కృషి చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ముద్దాయిల కొరకు గాలింపు చేపట్టగా వారికి అందిన సమాచారం మేరకు ది.30.06.2020న విజయవాడ, వన్‌టౌన్ మోడల్ గెస్ట్ హౌస్ వద్ద **అమోల్ వసంత్ పటోలేను మరియు మరో వ్యక్తిని** అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో...మహారాష్ట్రంకు చెందిన అమోల్ వసంత్ పటోల్ అలియాస్ అమూల్ గత కొంత కాలంగా ఆనంద్ జగన్నాధ్ సోలంకి అను బంగారం కరిగించే షాపు యజమాని వద్ద పని చేస్తుండగా యజమాని వద్దనే ఉంటూ తన యజమాని భోజనం, వసతి కల్పించగా, తన యజమాని కుమార్తె వివాహం మహారాష్ట్రలో జరుగుచున్నందున షాపు మరియు ఇంటికి సంబంధించిన తాళాలు వారికి ఇచ్చి వెళ్ళుతూ ఇంటిలో బంగారం వున్నది జాగ్రత్తగా చూసుకోమని చెప్పి వెళ్ళడంతో ఇదే అదునుగా చూసుకుని యజమాని లేక పోవడంతో తన స్నేహితుడు అయిన శైలేష్ పాటిల్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ సదరు విషయం చెప్పడంతో శైలేష్ పాటిల్ ఇచ్చిన సలహా మేరకు దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో ఇద్దరూ కలసి పథకం ప్రకారం ఎవరికీ అనుమానం రాకుండా ఇంటి తాళాలను తీసి ఇంటిలో ఉన్నటువంటి 1225 గ్రాముల బంగారం దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి అయినది.

ఈ సందర్భంగా వన్‌టౌన్ పోలీసులు నిందితుల ఆచూకీ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారిని గుర్తించి పట్టుకున్న సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

--x--